క్లుప్తంగా

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గరిపెల్లి ప్రభాకర్, తదితరులు

వేములవాడ: బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గరిపెల్లి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో బుధవారం పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆవిర్భావం, కార్యకర్తలు ఎదుర్కొన్న ఒడిదొడుకులు, మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, చారిత్రాత్మక విజయాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, నాయకులు అన్నం నర్సయ్య, కట్కం శ్రీను, గోపు బాలరాజు, కృష్ణస్వామి, పిన్నింటి హన్మండ్లు, గుడిసె మనోజ్, వాసం మల్లేశం, బిల్లా కృష్ణ, శంకర్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

గుర్రవానిపల్లిలో..



వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గుర్రవానిపల్లిలో మండల పార్టీ సమావేశం బుధవారం జరిగింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి మాట్లాడారు. నాయకులు చంద్రగిరి ప్రశాంత్, శంకర్, జింక శ్రీనివాస్, రాజు, రమేశ్, సంజీవ్‌రెడ్డి, శేఖర్, శ్రీధర్, ప్రశాంత్, గోనె భాస్కర్, మహేశ్, అరవింద్, లక్ష్మణ్, భాను, తిరుపతి, నర్సయ్య, రాములు తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, పోకల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రెడ్డిమల్ల ఆశీర్వాద్, ఉపాధ్యక్షుడు ఒక్కశెట్టి రాజేందర్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడి చెరువు సరిహద్దు నుంచి పైప్‌లైన్ వేయాలి



వేములవాడ: రాజన్న ఆలయ సుందరీకరణ పనుల్లో భాగంగా గుడి చెరువులోకి మురుగు నీరు వెళ్లకుండా చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణంతో తమ నివాసగృహాల భూముల సముదాయాలను కోల్పోతున్నామని భూయజమానులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. తమకు పట్టా భూముల నుంచి పైప్‌లైన్ వెళ్లకుండా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని గుడి చెరువు సరిహద్దు నుంచి పైప్‌లైన్ తీసుకెళ్లేలా విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఎఫ్‌టీఎల్‌తో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వెంటనే మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ విప్ స్పందించి గుడి చెరువు పక్కన ఉన్న భూయజమానులకు న్యాయం చేయాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ముస్తాబాద్: మండలకేంద్రంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. 41 మందికి రూ.21లక్షల విలువైన చెక్కులను అందించారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ దుబ్బాక స్వేచ్ఛ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వనిత, దీటి నర్సింలు,శీల ప్రశాంత్, మాదారి కిషన్, బాల్‌రెడ్డి, భిక్షపతి, అంజనేయులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై సీతారాములు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారాములు సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో బలిహరణం, హోమం, తీర్థ ప్రసాద వినయోగం కార్యక్రమాలు నిర్వహించారు.

సర్కారు వైద్యం.. పేదలకు దైన్యం!

- మండలంలో 30 పడకల ఆస్పత్రికి మోక్షం కలిగేనా?
- పేదలకు అందని సర్కారు వైద్యం
- ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాలు కరువు
- సిబ్బంది కొరతతో అందని వైద్యసేవలు



ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

ఎల్లారెడ్డిపేట: సర్కారు వైద్యం నిరుపేదలకు దైన్యంగా మారింది. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు స్థానికంగా 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని అప్పటి మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీకి మోక్షం కలగడం లేదు. దీనికి తోడు ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి, వీర్నపల్లి మండలకేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు కలగానే మారింది. సరైన వైద్యసిబ్బంది లేక, వసతుల లేమితో సామాజిక ఆరోగ్యకేంద్రంతో పాటు ఉపకేంద్రాలకు వచ్చే సామాన్యులు వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు. ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే రెండు మండలాలుండగా, ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాలు లేక అరకొర వసతుల మధ్య వైద్యం అందిస్తున్నారు. మండలంలోని బండలింగంపల్లి, వీర్నపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు కలగానే మారింది. పీహెచ్‌సీల ఏర్పాటుకు అనువైన స్థలాలు దొరకడం లేదని అధికారులు దాటవేస్తున్నారు. ఓవైపు సిబ్బంది కొరత, మరోవైపు ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు లేక ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ఉపకేంద్రాలకు భవనాలు కరువు..

- ఉమ్మడి మండలంలో 11 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి.
- వెంకటాపూర్, గర్జనపల్లి, వీర్నపల్లి, తిమ్మాపూర్ ఉపకేంద్రాలకు నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం జరుగుతోంది. కొన్ని పూర్తయినా అందుబాటులోకి రాలేదు.
- కిషన్‌దాస్‌పేట, నారాయణపూర్, బండలింగంపల్లిలో ఆరోగ్య ఉపకేంద్రాలకు నిధులు మంజూరు కావాల్సి ఉంది.
- ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి, అల్మాస్‌పూర్ గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నా సరైన వసతులు లేవు. అసౌకర్యాల మధ్య వైద్యసేవలు అందిస్తున్నారు.
- బండలింగంపల్లి, వీర్నపల్లిలో పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.
- సామాజిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా గదులు లేక తాత్కాలిక రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు.

30 పడకల ఆస్పత్రిగా మారితే..

ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్యకేంద్రంగా మార్చారు. ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలం పూర్తిగా గిరిజన ప్రాంతం కావడంతో ఇక్కడి పేద ప్రజలకు అన్ని సౌకర్యాలు, వైద్యం అందించాలనే సంకల్పంతో గత ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు ప్రతిపాదించింది. 30 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేస్తే, ఇద్దరు స్త్రీ వైద్య నిపుణురాలితో పాటు ఒక మత్తు డాక్టర్, ఫిజీషియన్, జనరల్ సర్జన్, ముగ్గురు ఎంబీబీఎస్ పూర్తిచేసిన వైద్యులతో పాటు ఆధునాతన పరికరాలు అందుబాటులోకి రానున్నాయి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టి సర్కారు వైద్యాన్ని పేదలకు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

30 పడకల ఆస్పత్రిగా మార్చాలి



మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం వెంటనే 30 పడకల ఆస్పత్రిగా మార్చాలి. ప్రస్తుతమున్న సౌకర్యాలతో పేదలకు సరైన వైద్యం అందడం లేదు. 30 పడకలుగా మార్చితే అన్ని వసతులతో పాటు అన్ని విభాగాల వైద్యులతో నాణ్యమైన వైద్యం అందే అవకాశం ఉంటుంది.

– భారతం శ్రీనివాస్, నారాయణపూర్

అందరికీ వైద్యం అందిస్తున్నాం

“ఎల్లారెడ్డిపేట సీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా మార్చినప్పటికీ హెచ్ఆర్ క్యాడర్ రాలేదు. హెచ్ఆర్ క్యాడర్ వస్తే పూర్తిస్థాయిలో వైద్యాధికారులు అందుబాటులోకి వస్తారు. 30 పడకలుగా మారితే సొంత భవనం ఏర్పాటవుతుంది. దీంతో మెరుగైన వసతులు, అన్ని విభాగాల వైద్యులతో వైద్యం అందించవచ్చు. ఇప్పటివరకు ఉన్న వసతులతో అందరికీ వైద్యం అందిస్తున్నాం”

– ప్రదీప్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్, ఎల్లారెడ్డిపేట

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



సిరిసిల్ల టౌన్ : పాదయాత్ర చేస్తున్న నాయకులు



బోయినపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

సిరిసిల్లటౌన్: రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ఏఐసీసీ కోఆర్డినేటర్ అజీజ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గణేశ్‌నగర్, బీవైనగర్ తదితర ప్రాంతాల్లో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలకు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువార్డుల్లో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నేతలు ప్రతిజ్ఞ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, గడ్డం నర్స య్య, వైద్య శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేట గ్రామాల్లో బుధవారం రాత్రి జై బాపు జై భీం జై సంవిధాన్ పాదయాత్రలు నిర్వహించారు. ఇన్‌చార్జి బొడ్డు రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు జోగినిపల్లి వెంకట్రామారావు, ముదుగంటి సురేందర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, వారాల నర్సింగం, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, వీసీ నిమ్మ వినోద్‌రెడ్డి, భీంరెడ్డి మహేశ్ రెడ్డి, రామిడి శ్రీనివాస్, పులి లక్ష్మిపతి, సంబ లక్ష్మిరాజం, తదితరులు ఉన్నారు.

చందుర్తి : బీజేపీ కుట్రలను ప్రజలకు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపడుతున్నట్లు కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్రిగడ్డ నుంచి మూడపల్లి మీదుగా అనంతపల్లి, నర్సింగాపూర్ వరకు పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపూరి బాలకృష్ణారెడ్డి, నాయకులు ముష్కు ముకుందరెడ్డి, గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, సత్తయ్య, రవీందర్‌రెడ్డి, సంటి యేసుదాసు , శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తంగళ్లపల్లి: మండలంలోని రామన్నపల్లెలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా నాయకుడు చిలుక రమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, చుక్క రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి



సిరిసిల్లటౌన్: జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణాకుమారి కోరారు. బుధవారం పట్టణంలోని కార్మిక భవనంలో ఏఐటీయూసీ అనుబంధ, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్–హెల్పర్స్ యూనియన్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 7 జిల్లాలు మినహా సిరిసిల్ల జిల్లాకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదని, సమ్మెవేతనం రా వాలని, మే సెలవులు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరి, జిల్లా గౌరవాధ్యక్షుడు టేకుమల్ల సమ్మయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అజ్జ.వేణు, అంగన్వాడీ అధ్యక్షులు మమత, శ్యామల, సునీత, లక్ష్మి, శ్రీమతి, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందజేత

చందుర్తి: మండలకేంద్రానికి చెందిన మేడిశెట్టి శ్రీనివాస్–స్వప్న దంపతుల కూతురు మాధురికి బుధవారం డాక్టరేట్ అందుకుంది. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో డాక్టర్ కోర్సు పూర్తిచేసిన మాధురి కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌కుమార్ రెడ్డి, రి జిస్ట్రార్ సంధ్యారాణి చేతులమీదుగా పట్టా అందుకుంది. ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ



చందుర్తి: మండలంలోని ఎన్గల్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి బీజేపీ మండల బీజేపీ నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మెకిలే విజేందర్, స్థానిక నాయకుడు మ్యాకల జలేందర్, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోంచెట్టి రాకేశ్, జవ్వాజి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, చీర అందజేత



చెక్కు, చీర అందిస్తున్న తహసీల్దార్

ముస్తాబాద్: మండలకేంద్రానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారు గంధ అంజవ్వకు రూ.లక్ష చెక్కుతోపాటు చీరను బహూకరించినట్లు కేకే యువసేన అధ్యక్షుడు అరుట్ల మహేశ్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల వివాహాలకు పెద్దన్నలాగా రూ.లక్ష అందిస్తోందన్నారు. అలాగే అంజవ్వ కూతురుకు చెక్కుతోపాటు చీరను నాయబ్ తహసీల్దార్ అపర్ణ చేతుల మీదుగా అందించామన్నారు.

సంక్షిప్త వార్తలు

• పౌష్టికాహారంపై అవగాహన

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం1లో గర్భిణులు, బాలింతలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో సౌందర్య మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

• ఇసుక రీచ్‌కు అనుమతులు

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్ మానేరు వాగులో ఇసుక రీచ్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని తహసీల్దార్ సురేశ్ తెలిపారు. గతంలో ఆవునూర్ మానేరు వాగు ద్వారా ఇసుక రీచ్‌నుంచి అనుమతులు ఉండేవని, అక్కడ చెక్‌డ్యామ్ నిర్మాణం కావడంతో ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కొండాపూర్ ఇసుక రీచ్ నుంచి ఇసుక తీసుకునేందుకు త్వరలో అనుమతులు ఇస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

• ఎస్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

కోనరావుపేట: మండలకేంద్రంలో ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు రాజూరి వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

• ప్రొటోకాల్ పాటించాలి

ఇల్లంతకుంట: ప్రొటోకాల్ పాటించాలని మండల ఏఎంసీ చైర్మన్ ఐరెడ్డి చైతన్యను బీజేపీ మండల నాయకులు కోరారు. మండలకేంద్రంలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఫ్లెక్సీలో ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ బండి సంజయ్ కుమార్, పట్టభద్రుల, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీల ఫొటోలు ఉండాలని బీజేపీ నాయకులు ఏఎంసీ చైర్మన్‌ను ప్రశ్నించారు. దీంతో పాత ఫ్లెక్సీ తీసివేసి ఎంపీ బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఫొటోలను ఫ్లెక్సీలో జతచేస్తూ ఏఎంసీ ద్వారం వద్ద ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు నాగసముద్రాల సంతోష్, మామిడి హరీశ్, వజ్జెపల్లి శ్రీకాంత్, చిమ్మన గొట్టు శ్రీనివాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

• సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వీర్నపల్లి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య అన్నారు. మండలకేంద్రంలో పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కార్తీక్, రాజేందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 6 నెలల నుంచి 6 ఏళ్ల లోపు చిన్నారులకు పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కనుకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

• డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కోనరావుపేట: డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా సుల్తాన్ పాపయ్య, ప్రధానకార్యదర్శిగా ములుకుంట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి తెలిపారు. కోనరావుపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఈ. శ్రీనివాస్, కే. కవిత, కార్యదర్శులుగా రాజేందర్, ఎస్. కమలాకర్, పద్మ, నర్సయ్య, జిల్లా కౌన్సిలర్లుగా డి. రాజేశం, ఎండీ. రహీం, కే. నరేందర్, ఈ. భూమేశ్, ఎస్. రవీందర్‌రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్. లక్ష్మీనారాయణ, సభ్యులుగా జి. భవానిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



ముస్తాబాద్: కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న నాయకులు



గంభీరావుపేట: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ విజయ

ముస్తాబాద్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి కోరారు. బుధవారం ముస్తాబాద్, తుర్కపల్లి, మొర్రాయిపల్లె, చీకోడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. తహసీల్దార్ సురేశ్, ఆర్ఐ రఘు, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కనమెని చక్రాధర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, ఏపీఎం దేవరాజు, సీసీ రాజ్యలక్ష్మి, కొండం రాజిరెడ్డి, కిషన్, దేవిరెడ్డి, ప్రశాంత్, నరేశ్, రేణుక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్, రాంచంద్రాపూర్, నేరెళ్ల, నర్సింహులపల్లె గ్రామాల్లో బుధవారం ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, మాజీ సర్పంచ్ బొబ్బల మంజుల మల్లేశం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత,మహిళా సంఘాల కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు

గంభీరావుపేట: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. మండలకేంద్రంతో పాటు సముద్రలింగాపూర్, గోరింటాల, గజసింగవరం, ముస్తఫానగర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి ప్రారంభించారు. తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్, వ్యవసాయాధికారి సలావుద్దీన్, ఐకేపీ ఏపీఎం సుదర్శన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఇందిర గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు స్వరూప, సింగిల్‌విండో డైరెక్టర్ రాజవీర్, సీసీ వనిత, బాలరాజు, వీవోఏలు పద్మ, సంతోష, సంధ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, బాలయ్య, రాజశేఖర్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: పట్టణంలోని విలీన గ్రామం పెద్దూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రాధాబాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మెప్మా రాజన్న సిరిసిల్ల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మీర్జా ఫసహత్ అలీ బేగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూప తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి, పదిర, దుమాల, అక్కపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తహసీల్దార్ సుజాత, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీను, గణపతి, గంట బుచ్చగౌడ్, లక్ష్మారెడ్డి, చిన్నిబాబు, శెట్టిపల్లి బాలయ్య, పొన్నాల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని కంచర్ల, మద్దిమల్ల, బంజేరు, ఎర్రగడ్డ తండా, బాబాయిచెరువు తండా గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, ఏపీఎం నర్సయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ అరుణ్‌కుమార్, కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు తిరుపతి, డైరెక్టర్లు మదన్‌లాల్, నర్సింగం, నరేశ్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం ముందస్తు బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతోపాటు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, పీఎస్ హెచ్‌ఎం. ఎం. మల్లేశం, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, మధుసూదన్, మోహనకృష్ణ, పీడీ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి



మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

వీర్నపల్లి: వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లారపు అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సిలిండర్ల ధరను రూ.50 చొప్పున, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్యులపై భారం మోపిందన్నారు. ప్రభుత్వం పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు నాయకులు రాజేల్లయ్య నరేందర్ తదితరులున్నారు.

'ఏక్ భారత్ – శ్రేష్ఠ్ భారత్'



కోనరావుపేట: మండలంలోని మల్కపేటలోని ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. అనంతరం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు వివిధ వంటకాలను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు గీతా భారతి, ఉపాధ్యాయులు గుండమనేని మహేందర్ రావు, శ్యామ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

బార్ అసోసియేషన్ ఎన్నికలు

వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం జరిగాయి. అధికారులు కే. గోపికృష్ణ, భీమా మహేశ్ ఆధ్వర్యంలో ఓటింగ్ జరిగింది. మొత్తం 99 ఓట్లకు కాను 96 మంది అడ్వకేట్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో అధ్యక్ష స్థానానికి పోటీపడిన గుండా రవి, గుడిసె సదానందంకు తలా 48 ఓట్లు సమానంగా వచ్చాయి. దీంతో ఈ ఎన్నికపై తుది నిర్ణయం రాష్ట్ర బార్ అసోసియేషన్ సూచనల మేరకు నిర్ణయం ప్రకటిస్తామని గోపికృష్ణ తెలిపారు.

నూతన కార్యవర్గం

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కట్కం జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీగా నాగుల సంపత్‌గౌడ్, లైబ్రరీ సెక్రటరీగా పంపరి శంకర్, ట్రెజరర్‌గా మహేందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరర్ సెక్రటరిగీ మనోహర్, లేడీ రిప్రజెంటేటివ్‌గా పద్మ, సీనియర్ ఈసీ మెంబర్లుగా రాజశేఖర్, అన్నపూర్ణ, శ్రీనివాస్, జూనియర్ ఈసీ మెంబర్లుగా సరిత, యామ తిరుప తి, మహేశ్‌లు ఎన్నికైనట్లు గోపికృష్ణ పేర్కొన్నారు.

'క్షయ'పై అవగాహన



అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు

గంభీరావుపేట: మండలంలోని సముద్రలింగాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో బుధవారం క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పీహెచ్‌సీ వైద్యాధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరునెలలు ఉచితంగా పరీక్షలు, మందులు, పౌష్టికాహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. సీహెచ్‌వో రమేశ్, టీబీ సూపర్‌వైజర్ మహిపాల్, నోడల్ సూపర్‌వైజర్ అమరావతి, ఏఎన్ఎంలు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.